www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## కాంగ్రెస్ DNAలోనే మోసం ఉంది

**హైదరాబాద్ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే మరోసారి కాంగ్రెస్ పై సంచలన ఆరోపణలు చేసారు. కాంగ్రెస్ నిర్వహించిన బీసీ కులగణన తప్పుల తడకగా ఉందని విమర్శించారు. ముస్లింలు, బీసీలు, కలిపి 56 శాతం ఉండాలి.. కానీ రేవంత్ రెడ్డి 42 శాతమే ఇచ్చారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీ రిజర్వేషన్లు అమలు చేయవచ్చునని అన్నారు. కానీ కాంగ్రెస్ దానిని చేయదని, ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధం అయిందని, కాంగ్రెస్ DNAలోనే మోసం ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్ బీజేపీపై ఒత్తిడి చేయకుండా.. పోరాటం చేసే మాపై విమర్శలు చేస్తే ఏంవస్తుందన్నారు.

ఆత్మగౌరవం ముఖ్యమని జైలు జీవితం నేర్పించిందని, జైల్లో స్వయంగా పేదల కష్టాలను చూశానని, బెయిల్ కోసం డబ్బులు లేక నెలల తరబడి జైల్లో మగ్గుతున్నవారిని చూశానన్నారు. జైలుకు వెళ్లే ముందే బీసీ ఇష్యూని తీసుకున్నానని, పూలే విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని కేసీఆర్ నిర్ణయించారు కానీ టెక్నికల్ సమస్యల వల్ల విగ్రహ ఏర్పాటు ఆగిందన్నారు. బీఆర్ఎస్‌లో నేను లైఫ్ టైమ్ మెంబర్‌నని, కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా మహిళా బిల్లు కోసం ఢిల్లీలో ఆందోళన చేశానని గుర్తు చేసారు. మా మధ్య అభిప్రాయబేధాలే తప్ప బేధాభిప్రాయాలు లేవన్నారు. లేఖ లీక్ చేసిందెవరో చెప్పాలన్నదే తన డిమాండ్ అని, వాళ్లను పట్టుకునేవరకు దూరంగా ఉండాలనుకున్నట్టు కవిత పేర్కొన్నారు.



సంపుటి: 01 | సంచిక: 135 | హైదరాబాద్ | ఆదివారం | 03-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

# సర్కారు బడికి 'రాం' రాం!

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదులో భారీ తగ్గుదల

- తెలంగాణలో రెండేళ్లలో 5,23,986 మంది తగ్గిన వైనం
- ఉత్తరప్రదేశ్‌లో 31.88 లక్షలు.. రాజస్థాన్‌లో 15.31 లక్షలమంది గుడ్‌బై
- చాలా రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి.. 1.58 కోట్ల మంది సర్కారు బడులకు దూరం
- సర్వ శిక్ష అభియాన్ కింద అధునాతన వసతులు.. అయినా కార్పొరేట్‌ల వైపే మొగ్గు
- యూడీఐఎస్ఈ నివేదికల ఆధారంగా వెల్లడి





**హైదరాబాద్ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో (గవర్నమెంట్, లోకల్ బాడీ) చేరుతున్న విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ తగ్గుతోంది. సర్కారు బడుల్లో అత్యాధునిక సాంకేతిక సౌకర్యాలు, డిజిటల్ పద్ధతిలో బోధన చేస్తున్నా కార్పొరేట్ స్కూళ్ల వైపే మొగ్గు చూపుతున్నారు. 2019-20 నుంచి 2021-22 వరకు సర్కారు బడుల్లో పెరిగిన ఎన్‌రోల్‌మెంట్.. ఆ తర్వాత 2022-23, 2023-24ల వరకు వచ్చే సరికి గణనీయంగా పడిపోయింది.

2024-25లో కూడా సర్కారు బడుల్లో విద్యార్థుల చేరిక ఆశాజనకంగా లేదని యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్

...మిగతా 2లో

## 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్..!

- హస్తిన యాత్రలో రేవంత్ రెడ్డి అర్ధశతకం సాధించారు..
- తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా.. ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారు..
- రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి.. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు: కేటీఆర్



2

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ..

- నాకు మంత్రి పదవి కావాలని అడగలేదు.. వద్దని చెప్పలేదు..
- బీజేపీ పార్టీలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అనేది అధిష్టానం నిర్ణయిస్తుంది..
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ: బండి సంజయ్



2

# డ్రగ్స్ తీసుకుంటే వణుకు పుట్టిస్తాం



- కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరిక
- క్రీడల్లో రాజకీయ జోక్యం తగ్గుతుంది
- పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో పాలసీ
- స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీ ఏర్పాటు
- డగ్స్, గంజాయి నియంత్రణకు ఈగల్ ఫోర్స్
- స్పోర్ట్స్ కాన్ క్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి తీసుకుంటే వణుకు పుట్టిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇలాంటి నిషేదిత మత్తు పదార్థాలు సప్లై చేసినా కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ సప్లై చేసేవాళ్లు తెలంగాణ వైపు చూసేందుకు కూడా భయపడాలని, అందుకే ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ తీసుకునే వారు ఎంతటి పెద్దవారైనా ఈగల్ ఫోర్స్ వదిలిపెట్టదని నొక్కి చెప్పారు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవాలంటే భయం కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ కాన్ క్లేవ్‌లో

...మిగతా 2లో

## బీఆర్ఎస్‌ను ఏకిపారేసిన ఈటల..

- బీఆర్ఎస్‌కి ఓబీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు
- రిజర్వేషన్ల పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారు
- మోసం చేసింది కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు
- రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి
- బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి భరతం పడతాం : ఈటల



**హైదరాబాద్ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని

...మిగతా 2లో

## సొంతవారు వెయిటింగ్.. బయటివారికి పోస్టింగ్

- పురపాలక శాఖలో 32 మంది కమిషనర్లు వెయిటింగ్
- డిప్యుటేషన్‌పై వచ్చిన వారికి కమిషనర్లుగా చాన్స్
- కొన్ని చోట్ల ఇన్‌చార్జీలుగా చక్రం తిప్పుతున్న మేనేజర్లు



**హైదరాబాద్ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో జూన్‌లో భారీ సంఖ్యలో జరిగిన మున్సిపల్ కమిషనర్ల బదిలీలు కొత్త సమస్యను తెరమీదకు తెచ్చాయి. సాధారణ బదిలీలపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ బదిలీలు, పదోన్నతుల ద్వారా 129 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేశారు. అయితే, ఈ బదిలీల్లో మున్సిపల్ శాఖకు చెందిన కమిషనర్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల నుంచి 'ఆన్ డ్యూటీ'పై

...మిగతా 2లో

## కేసీఆర్ కు ఉచ్చు బిగుస్తోందా..? మహేష్ గౌడ్ చెప్పిన నిజం..!

- కాళేశ్వరం కమిషన్ స్పష్టం చేసింది.. కేసీఆర్ దోషి
- కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడ్డాడు
- బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి ప్రమాదకరం.. మేము మేల్కొని ఆపించాం
- కాంగ్రెస్‌లో గ్రూపులు పార్టీ బలం : మహేష్ గౌడ్



2

## ఢిల్లీకి 500 సార్లు వెళ్లాం..

- మీకు ఎందుకు బాధ
- ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రయాణం
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



3

## ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక
- ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య
- ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ



2

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం కొర్రీలు

- నిబంధనల పేరిట అడ్డగింతలు
- ఇండ్ల నిర్మాణానికి కేంద్రంపై ఆధారపడలేదు
- కేంద్రం సహకరించకున్నా ఇండ్ల నిర్మాణం ఆగదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



3



## సొంతవారు వెయిటింగ్.. బయటివారికి పోస్టింగ్

మొదటిపేజీ తరువాయి

వచ్చిన వారికి కూడా పోస్టింగులు దక్కాయి. మరోవైపు మున్సిపల్ శాఖకు చెందిన 32 మంది కమిషనర్లకు ఎలాంటి పోస్టింగులు ఇవ్వకుండా 'వెయిటింగ్'జాబితాలో పెట్టారు.

కొన్ని మున్సిపాలిటీల్లో మేనేజర్లుగా ఉన్న వారికే మున్సిపల్ కమిషనర్లుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. పదోన్నతులు, ఆన్‌డ్యూటీపై వచ్చిన వారికి బదిలీల్లో ప్రాధాన్యత దక్కడంతో సొంత శాఖకు చెందిన కమిషనర్లు పోస్టింగు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వెయిటింగ్‌లో ఉన్న 32 మంది కమిషనర్లలో 25 మంది స్పెషల్ గ్రేడ్, గ్రేడ్ వన్ కమిషనర్ హోదాలో ఉన్న వారే కావడం గమనార్హం. వీరిలో కొందరికి '100 రోజుల ప్రణాళిక'ఇన్‌చార్జీలుగా బాధ్యతలు అప్పగించినా నామమాత్రంగా విధులు నిర్వర్తిస్తున్నారు.

తమకు భవిష్యత్తులో పోస్టింగు వచ్చినా వెయిటింగ్ పీరియడ్‌కు సంబంధించిన వేతనాలు తిరిగి పొందడంలో ఆర్థిక శాఖ నుంచి ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వెయిటింగ్ జాబితాలో ఉన్న ఇద్దరు స్పెషల్ గ్రేడ్ కమిషనర్లు పదవీ విరమణ గడువుకు చేరువలో ఉన్నారు. పోస్టింగ్ లేకుండా రిటైర్ అయితే తమకు దక్కాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందకుండా పోతాయనే ఆందోళనలో వారు ఉన్నారు.

**బయటి నుంచి వచ్చినవారిదే హవా**

రాష్ట్రంలో మున్సిపల్ కమిషనర్లు గ్రేడ్ 1, 2, 3తో పాటు స్పెషల్ గ్రేడ్, సెలక్షన్ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్నారు. వీరి లో గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షల ద్వారా నేరుగా ఎంపికైన వారితోపాటు కొందరు మేనేజర్ల స్థాయి నుంచి, మరికొందరు సెక్రటేరియట్ సర్వీసుల నుంచి పదోన్నతులపై కమిషనర్లుగా వచ్చారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖ లకు చెందిన వారు కూడా 'ఆన్‌డ్యూటీ'పేరిట తమ పర పతి ఉపయోగించి మున్సిపల్ కమిషనర్లుగా పోస్టింగులు దక్కించుకున్నారు.

అయితే, పదోన్నతులు, ఆన్ డ్యూటీలు ఇవ్వడంలో మున్సిపల్ కమిషనర్ల ఖాళీలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు సమాచారం. దీంతో సొంత శాఖకు చెందిన వారిని వెయిటింగ్ జాబితాలో చేర్చి, బయటి నుంచి వచ్చినవారికి పోస్టింగులు ఇచ్చారు. పోస్టింగుల్లో అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సిఫారసులు, ఒత్తిళ్లతో పాటు ఇతర అంశాలు కూడా కీలక భూమిక పోషించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ తరహాలో పోస్టింగులు పొందిన వారు గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు కీలక మున్సి పాలిటీల్లో తిష్ట వేశారనే విమర్శలు ఉన్నాయి.

పదోన్నతులు, ఆన్‌డ్యూటీ ద్వారా కమిషనర్లుగా పోస్టింగులు పొందిన వారికి పురపాలన, పట్టణాభివృద్ధిపై అనుభవం లేకపోవడం కూడా క్షేత్ర స్థాయిలో పలు సమస్యలకు దారితీస్తోంది. గత నెలలో జరిగిన బదిలీల్లో జరిగిన లోపాలను సరిదిద్దేందుకు వెయిటింగ్ జాబితాలో ఉన్న కమిషనర్లకు పోస్టింగులు ఇచ్చే ప్రతిపాదనలు ప్రస్తుతం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది.

## బీఆర్ఎస్‌ను ఏకిపారేసిన ఈటల..

మొదటిపేజీ తరువాయి



ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు.

అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్‌మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్టబద్ధత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమీషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్టబద్ధంగా 9th సెడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడు ఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు, బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు ఆత్మశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతాం.' అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ..

- **నాకు మంత్రి పదవి కావాలని అడగలేదు.. వద్దని చెప్పలేదు..**
- **బీజేపీ పార్టీలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అనేది అధిష్టానం నిర్ణయిస్తుంది..**
- **కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ: బండి సంజయ్**



**హైదరాబాద్ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

కరీంనగర్ జిల్లా చొప్పదండిలో సైకిళ్ళ పంపిణీ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. మంత్రి పదవి నాకు వద్దని చెప్పలేదు, కావాలని నేను అధిష్టానాన్ని అడగలేదన్నారు. క్రమశిక్షణ గల బీజేపీ పార్టీలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అనేది అధిష్టానం నిర్ణయిస్తుంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలాంటిది కాదు బీజేపీ అన్నారు. నాకు మా నాయకత్వం ఏ బాధ్యత ఇచ్చినా నేను నిర్వహిస్తా..రైతును రారాజును చేయడమే నరేంద్ర మోడీ లక్ష్యం.. 11 ఏళ్లలో రైతుల కోసం రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం మోడీదే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

ఇక, రైతులు ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకు పైగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. కనీస మద్దతు ధర అందించేందుకు 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది మోడీ సర్కార్.. అలాగే, కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ చేశాం.. పదవ తరగతి బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# సర్కారు బడికి 'రాం' రాం!

మొదటిపేజీ తరువాయి

ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూడీఐఎస్ఇ) నివేదికలు చెబుతున్నాయి. 2019-20 నుంచి 2023-24ల వరకు ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా సర్కారు బడుల్లో నమోదైన విద్యార్థుల గణాంకాలను రెండు రోజుల కిందట కేంద్ర విద్యాశాఖ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. 2021-22 సంవత్సరంలో నమోదైన విద్యార్థుల సంఖ్య.. 2023-24లోని సంఖ్యతో పోలిస్తే రెండు సంవత్సరాల్లో 1,57,50,281 మంది తగ్గారు.

**దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి..**

ఏటేటా సర్కారు బడుల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. 2019-20లో 13,09,31,634 మంది విద్యార్థులు దేశ వ్యాప్తంగా సర్కారు బడుల్లో ఉంటే.. 2020-21 నాటికి ఆ సంఖ్య 13,49,04,560లకు చేరింది. మరుసటి సంవత్సరం 2021-22లో 14,32,40,480 లకు పెరగ్గా ఆ తర్వాత నుంచి ఎన్‌రోల్‌మెంట్ తగ్గింది. 2022-23లో 13,62,04,917లు కాగా, 2023-24 నాటికి 12,74,90,199లకు పడిపోయినట్లు రికార్డులు చెప్తున్నాయి.

ఈ లెక్కన అత్యధికంగా రెండేళ్లలో బిహార్‌లో 45,22,871, ఉత్తరప్రదేశ్‌లో 31,88,070, రాజస్థాన్‌లో 15,30,705, మధ్యప్రదేశ్‌లో 7,57,974, తెలంగాణలో 5,23,986 మంది సర్కారు బడులకు దూరం అయ్యారు. ఒడిశా, లక్షదీవ్‌లు మినహా దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల జనాభాను బట్టి పలు రాష్ట్రాల్లో ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా తగ్గింది.

**ఉమ్మడి వరంగల్‌లో మూతబడులు**

రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు మొత్తం 18,254 ఉండగా.. వాటిల్లో 6,90,816 మంది విద్యార్థులు ఉన్నారు. అంటే ఒక్కో బడిలో సగటు పిల్లల సంఖ్య 38 మాత్రమే. ఏకంగా 1,864 ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క విద్యార్థి లేనట్లు అప్పట్లో అధికా రులు ప్రకటించడం గమనార్హం. కాగా ఉమ్మడి వరంగల్‌లోనూ 298 వరకు ప్రభుత్వ పాఠశాల లు మూత బడినట్లు అధికారులు పేర్కొన్నారు. సర్కారు బడుల్లో సంఖ్య తగ్గడానికి గురుకు లాలు, మోడల్ స్కూళ్లు కారణమవగా.. ఏమాత్రం ఆర్థిక స్తోమత లేని వారు, గురుకులాల్లో సీట్లు దక్కని వారు పాఠశాల విద్యాశాఖ పరిధిలోని




ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్తు బడుల్లో చేరుతున్నారని ఉపాధ్యా యులు చెప్తున్నారు.

కొంతమంది తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో నాణ్యత తక్కువగా ఉంటుందని భావించి, ప్రైవే టు పాఠశాలలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్న ప్రచారం కూడా ఉంది. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు ఉండటం వల్ల కూడా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపడానికి ఇష్టపడటం కూడా సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి కారణంగా చెప్తున్నారు.

## కేసీఆర్ కు ఉచ్చు బిగుస్తోందా..?

- **కాళేశ్వరం కమిషన్ స్పష్టం చేసింది.. కేసీఆర్ దోషి**
- **కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడ్డాడు**
- **బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి ప్రమాదకరం.. మేము మేల్కొని ఆపించాం**
- **కాంగ్రెస్‌లో గ్రూపులు పార్టీ బలం : మహేష్ గౌడ్**

**హైదరాబాద్ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రస్తావిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నేరుగా తప్పుబట్టారు. "కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ స్పష్టంగా చెప్పింది – కేసీఆర్ దోషి. ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడు," అని ఆరోపించారు.

ఇంజనీర్లు సూచించిన సాంకేతిక అంశాలను పక్కన పెట్టి, తన స్వార్థ ప్రయోజనాల కోసం కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నాడని విమర్శించారు. "తనకు ఇష్టం ఉన్న చోటే ప్రాజెక్టు కట్టాలని ఆదేశాలు ఇచ్చాడు. ఇప్పుడు రెండే పిల్లర్లు కుంగాయని అంటున్నారు... ఇది చిన్న విషయం కాదు," అని అన్నారు.

"ఈ కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా? ప్రభుత్వ సొమ్ము తిన్న వారు కక్కక తప్పదు," అని హెచ్చరించారు. అలాగే, "సుతి లేని సంసారం చేసి 8 లక్షల కోట్లు అప్పు చేశావు. కేసీఆర్ కుటుంబం అంటే అబద్ధాల పుట్ట," అని తీవ్రంగా దుయ్యబట్టారు.

"మీ చేతకానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టు వస్తోంది. మేము మేల్కొని ఫిర్యాదు చేశాకే ప్రాజెక్టు పనులు ఆగాయి," అని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి శాశ్వత నష్టం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. "కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు సహజం. గ్రూపులు ఉండాలి. పాత నీరు, కొత్త నీరు కలిసే పార్టీ బలంగా ఉంటుంది," అని వ్యాఖ్యానించారు.

ఎన్నికల సమయంలో అందరూ ఒక్కటై పార్టీ విజయం కోసం పనిచేస్తారని స్పష్టం చేశారు. "గ్రూపుల వల్ల పార్టీకి నష్టం జరగకుండా చూసుకోవడం మా బాధ్యత," అని చెప్పారు.




## 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్..!

- **హస్తిన యాత్రలో రేవంత్ రెడ్డి అర్ధశతకం సాధించారు..**
- **తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా.. ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారు..**
- **రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి.. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు: కేటీఆర్**

**హైదరాబాద్ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

హస్తిన యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి అర్ధ శతకం సాధించారు.. 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్ అని పేర్కొంటూ సీఎంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా... ఫ్లైట్ బుకింగ్స్‌తో రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారు. రేవంత్ ఢిల్లీ యాత్రలకు.. తెలంగాణకు ఏ సంబంధం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలన చేపట్టాక రేవంత్ చేసిన మూడు పనులు ఇవే.. మొదటి పని – ఫ్లైటు టికెట్ బుక్ చేయడం! రెండో పని – ఢిల్లీకి పోవడం! మూడో పని – ఖాళీ చేతులతో తిరిగి రావడం! అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతన్నలు ఇబ్బందులను తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు.. రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు.. కాళేశ్వరం ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన లేదు అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు.. జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు – రైతు భరోసా రాలేదు. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు – గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు.. దిగుతున్నాడు. "ఒక్కసారి కాదు.. రెండు సార్లు కాదు.. 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర. కానీ తెచ్చింది ఏమీ లేదు! శుష్కప్రియాలు.. శూన్య హస్తాలు. అయిననూ పోయి రావలె హస్తినకు అని పేర్కొంటూ రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.

కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి?? నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ.. దానికి బదులు దక్కింది మాత్రం... ఫోటో షూట్లు, వీడియోలు. విందు రాజకీయాలు! అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు! అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.



## డ్రగ్స్ తీసుకుంటే వణుకు పుట్టిస్తాం

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పాలసీ ద్వారా క్రీడల్లో రాజకీయ జోక్యం తగ్గుతుందని వ్యాఖ్యానించారు. అందుకే పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ పాలసీని రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి చాలా పరిమితమైన పాత్ర విధించామన్నారు. 'చాలా లోతుగా ఆలోచించి తెలంగాణ క్రీడా పాలసీని తీసుకొచ్చాం. ఇప్పటి వరకూ రాష్ట్రానికి క్రీడా విధానం ఏది లేదు. క్రీడా పాలసీ లేకపోవడంతో యువత పెడదారి పడుతోంది. ఈ మధ్య కాలంలో తెలంగాణలో డ్రగ్స్, గంజాయి కేసులు బాగా పెరిగాయి. అందుకే నియంత్రణకు ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశాం. దేశంలో క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్ల యువత డ్రగ్స్‌కు అలవాటు పడే ప్రమాదం ఉన్నది. తెలంగాణ చైతన్యవంతమైన గడ్డ. తెలంగాణ ఉద్యమంలో యువత ముందుండి పోరాడారు. అలాంటి యువత ఇప్పుడు వ్యసనాల బారిన పడుతున్నారు. క్రీడల్లో తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడేలా క్రీడా పాలసీని తీసుకొస్తున్నాం. క్రీడలతో పాటు వివిధ రంగాల్లో విజయవంతమైన వారితో బోర్డు ఏర్పాటు చేశాం. 1956లో జరిగిన ఒలంపిక్స్‌లో నాలుగో స్థానం సాధించిన ఫుట్‌బాల్ జట్టులో హైదరాబాద్‌కు చెందిన వారు 9 మంది ఉన్నారు. అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్ రెడ్డి, సిరాజ్, నిక్కత్ జరీన్, దీప్తి లాంటి అనేక మంది క్రీడాకారులు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిరాజ్, నిక్కత్ జరీన్‌కు గ్రూప్ వన్ ఉద్యోగంతో పాటు హైదరాబాద్‌లో ఇంటి స్థలం ఇచ్చి ప్రోత్సహించాం. ఫారా ఒలంపిక్స్‌లో రాణించిన దీప్తికి కోటి రూపాయల నగదు బహుమతితో పాటు ఇంటి స్థలం ఇచ్చాం' అని రేవంత్ రెడ్డి చెప్పారు.

**ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధం**

'చదువులోనే కాదు క్రీడల్లో రాణించినా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందనే సందేశం ఇచ్చాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల క్రీడా మైదానాలు ఫంక్షన్ హాల్స్‌గా మారాయి. సన్‌బర్న్ లాంటి ఈవెంట్స్‌కు వేదికగా మారాయి. తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ రాకపోవడం దేశానికే అవమానం. ఒలింపిక్స్‌లో దేశానికి 71వ స్థానం రావడం అందరూ ఆలోచించాల్సిన విషయం. దక్షిణ కొరియాలో స్పోర్ట్స్ యూనివర్సిటీకి 16 బంగారు పతకాలు వచ్చాయి. ఒక్క అమ్మాయే 3 పతకాలు గెలుచుకున్నది. తెలంగాణను క్రీడలకు వేదిక చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. విజన్ డాక్యుమెంట్ 2047లో స్పోర్ట్స్ పాలసీకి చాప్టర్ కేటాయించాం. నేషనల్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్, వరల్డ్ మిలటరీ గేమ్స్‌ను నిర్వహించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నది. వచ్చే ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధమని ప్రకటించాం. కానీ, అందులో ఒక్క పతకం కూడా రాకపోతే మొహం ఎక్కడ పెట్టుకుంటాం? 2026లో ఖేల్ ఇండియా నిర్వహణకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరాం. ఒలింపిక్స్‌లో రెండు విభాగాల నిర్వహణకు సిద్ధమని కేంద్రానికి తెలిపాం. తెలంగాణ క్రీడా విధానం కేవలం ఒక కాగితం కాదు.. బంగారు రేకులతో రాసిన పత్రం. ఒలింపిక్స్‌లో పతకం తేవడమే లక్ష్యంగా పనిచేస్తాం. క్రీడాలకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయిస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అగసార నందిని, నిశిక అగర్వాల్, ధనుష్ శ్రీకాంత్, పవన్ కల్యాణ్, సాయి తేజలకు ప్రభుత్వం తరఫున ఆర్థికసాయం అందచేయడంతో పాటు కోచ్‌గా శివ కుమార్‌ను నియమించారు.




## ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

- **త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని**
- **2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక**
- **ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య**
- **ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ**



**న్యూఢిల్లీ ఆగస్టు 02 (సిద్దిపేట పవర్):**

భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.

ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.

ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది.

గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు.

ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం కొర్రీలు

- నిబంధనల పేరిట అడ్డగింతలు
- ఇండ్ల నిర్మాణానికి కేంద్రంపై ఆధారపడలేదు
- కేంద్రం సహకరించకున్నా ఇండ్ల నిర్మాణం ఆగదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాక్షేత్రం):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం అనేక కొర్రీలు పెడుతోందని, నిబంధనల పేరిట అడ్డుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా శనివారం మాట్లాడుతూ.. ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆగబోదని ఆయన స్పష్టంచేశారు. ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని మంత్రి స్పష్టంచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని, ఇది తుది దశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్ధిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తంచేశారు. ఒక దశ, దిశ లేకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించిందని, వీటిలో చాలా వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని, కనీస వసతులు కూడా లేవన్నారు. వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు కేటాయించబోతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబంధించినవే ఉన్నాయని, ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పు రాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచామన్నారు.

# గజ్వేల్ నియోజకవర్గానికి తాగునీరు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- గజ్వేల్ తాగునీటి పథకానికి రూ 210 కోట్లు మంజూరీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- తప్పుడు మాటలతో ప్రజలను నమ్మించి గొంతు కోస్తున్న బిఆర్ఎస్
- అభివృద్ధికి అట్టడుగున నిలిచిన పేదల సంక్షేమమే ఇందిరమ్మ పాలన లక్ష్యం
- ప్రజల సొమ్ముతో ఎర్రవల్లి ఫాంహౌజ్ లో జల్సాలు చేస్తున్న కెసిఆర్
- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ నియోజకవర్గానికి తాగునీరు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శనివారం కోమటిబండ మిషన్ భగీరథ తాగునీటి పథకం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ అభివృద్ధికి అట్టడుగుని నిలిచిన పేదల సంక్షేమం తమ లక్ష్యం కాగా, ఇందిరమ్మ పాలనతో పేదలు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజల తాగునీటి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గోదావరి సుజల స్రవంతి పథకాన్ని చేపట్టగా ఆ నీటిని మళ్లించి దానిని తన గొప్పగా చెప్పుకొని కేసీఆర్ ప్రచార ఆర్భాటం చేసినట్లు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టగానే జీఓ 433 ద్వారా రూ.210 కోట్లు కేటాయించి గజ్వేల్ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసినట్లు తెలిపారు. దీంతో పూర్తిస్థాయిలో తాగునీటి పథకం నీటి సరఫరా పనులు పూర్తిచేసి నేటి నుండి పంపింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇంతకాలం మల్లన్న సాగర్ నీటిని హరీష్‌రావు సిద్దిపేటకు తరలించుకుపోగా, ఆయనకు కొమ్ముకాస్తున్న కొందరు తాబేదార్లు ఇక్కడి ప్రజలను అభివృద్ధి పేరిట తప్పుదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు. తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాల కల్పనలో కాంగ్రెస్ ముందుండి పరిష్కరిస్తుండగా, కెసిఆర్ మాత్రం తనకు కమిషన్లు వచ్చే పనులు చేపట్టి రూ. వేలకోట్లు దండుకున్నట్లు విమర్శించారు. ఇంకా గజ్వేల్ కు పట్టిన శని వీడకుండా ప్రజల సొమ్ముతో కెసిఆర్ జల్సాలు చేస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రతినిధిగా ఇక్కడి ప్రజలు నమ్మి ఓటేస్తే చిన్నచిన్న సమస్యలు కూడా పరిష్కరించకుండా, కెసిఆర్ తాను చేసిన అవినీతి, అక్రమాల బాగోతం నుండి బయటపడేందుకు ప్రతినిత్యం కేటీఆర్, హరీష్ రావులతో దొంగ చాటు సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా గజ్వేల్ ప్రజలు వాస్తవాలు గ్రహించాలని అభివృద్ధి పేరిట కోట్లు దోచుకున్న బిఆర్ఎస్ నేతలను గ్రామాల్లో నిలదీయాలని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ కృష్ణ, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కనకయ్య సుఖేందర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు కర్ణకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, యాదయ్య, డాక్టర్ వహీద్, నర్సాగౌడ్, సీనియర్ నాయకులు కుంట్ల లక్ష్మారెడ్డి గాడిపల్లి శ్రీను, గుంటూకు శీను, కొండల్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, డప్పు గణేష్, అజ్గర్, జహీర్, జహంగీర్, శివులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి 500 సార్లు వెళ్తాం..

- మీకు ఎందుకు బాధ
- ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రయాణం
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



**హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాక్షేత్రం):**

ప్రజల సమస్యలు పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి కొరకు సీఎం అవసరమైతే 500 సార్లు ఢిల్లీకి వెళ్తారని, ఇందులో తప్పేమున్నదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు. బీఆర్ ఎస్ నాయకులు ఢిల్లీ వెళ్లడం ఏదో తప్పు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కేటీఆర్ లాగా దొంగతనంగా ఢిల్లీకి పోయే పద్ధతి రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. హైదరాబాదులో పుట్టిన బీఆర్ ఎస్ పార్టీ , దొంగ సాటుగా ఢిల్లీ పోయి మోడీని,అమిత్ షా, సీఎం రమేష్ ను కలిసి విలీనం చేయాలని కుట్రలు పన్నారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆ తరహాలో వ్యవహరించడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ సమాజం కోసం రేవంత్ రెడ్డి ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్తారని, ఇందులో ఎలాంటి తప్పు లేదన్నారు. నీళ్లు, నిధులు నియామకాలను తన కుటుంబానికి మలుచుకున్న కేసీఆర్ కుటుంబానికి శ్రీనివాస్ గౌడ్ వత్తాసు పలుకుతున్నాడన్నారు. బనకచర్ల సంతకాల సమయంలో శ్రీనివాస్ గౌడ్ మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. గోదావరి మీద కాళేశ్వరం కట్టి నిధులను దోచుకున్నప్పుడు శ్రీనివాస్ కూడా మాట్లాడలేదన్నారు. రామచంద్ర రావు స్టేట్మెంట్లు తన అజ్ఞానాన్ని తానే చెప్పుకుంటట్లుగా కనిపిస్తుందన్నారు. గోదావరి, కృష్ణ నది జల జగడాల శాశ్వత పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీలైతే సహకరించాలని, లేదంటే తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు.




# ఆకునూరు లో ఉచిత కంటి శిబిరం

**ఆద్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహణ**

**చేర్యాల, ఆగస్టు 2 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామ పంచాయతీ వద్ద ఆధ్య కంటి హాస్పిటల్ చేర్యాల అధ్వర్యంలో డా. మాధవి మరియు డా. బాలకిషన్ కంటి వైద్య నిపుణుల పర్యవేక్షణ లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి వైద్య శిభిరానికి 75 మంది గ్రామ ప్రజలు హాజరు కావడం జరిగింది. అందులో 25 మందికి కంటి ఆపరేషన్ అవసరం అని గుర్తించిన వైద్యులు తక్షణమే ముగ్గురికి కాటరక్ట్ ఆపరేషన్ చేసి సురక్షితంగా ఇంటివద్దకు చేర్చారు.ఇట్టి కంటి వైద్య శిభిరానికి వివిధ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శి గారు మరియు గ్రామ పెద్దలు పాల్గొని హర్షం వ్యక్తపరిచారు.

# ప్రభుత్వాధికారి బండి దహనం

**పంచాయతీ సెక్రటరీ బండి కి నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు**



**నంగునూరు ఆగస్టు 02( సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ సెక్రెటరీగా ఎండి గౌసోద్దీన్ తండ్రి సలీం గత ఐదు సంవత్సరాల నుండి పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్నాడు, శనివారం రోజు 02.08.2025 నాడు ఉదయం 9:30 గంటల సమయంలో తన యొక్క విధుల్లో భాగంగా పంచాయతీ సెక్రెటరీ తన యొక్క ఫ్యాషన్ బైక్ వెహికల్ నెంబర్ AP 23 R 1196 పై వైకుంఠధామం దగ్గరికి వెళ్లి బండి పార్క్ చేసి లోపలి కి వెళ్లి నర్సరీ పనులు చేసుకుంటుండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సెక్రెటరీ యొక్క ఫ్యాషన్ బండిని పెట్రోల్ పోసి కాలబెట్టినారు అని సెక్రెటరీ గౌసోద్దీన్ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజగోపాల్పేట కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది అని తెల్పినారు

# చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు అలవార్చుకోవాలి

- విద్యార్థి దశ నుండి ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రదాన్యత తెలియపర్చాలి
- ప్రిన్సిపాల్ సిస్టర్ రెవరెండ్ జానెట్



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:** ప్రజాస్వామ్య విలువలను బాల్యం నుండి వారికి తెలియపరుస్తూ, ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత,చిన్నప్పటి నుండి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలన్న దృఢ సంకల్పంతో సెయింట్ విన్సెంట్ పాఠశాలలో ప్రతి సంవత్సరం ఎన్నికల నిర్వహించి స్కూల్ లీడర్స్ ను ఎన్నుకోవడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ రెవరెండ్ సిస్టర్ జానెట్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగదేవపూర్ మండలం అలిరాజాపేట లోని సెయింట్ విన్సెంట్ పాఠశాలలో పిల్లలందరూ ఎంతో ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించడం జరిగిందని తెలిపారు. స్కూల్ మొదటి లీడర్స్ గా పదవ తరగతి నుండి బి కావ్య, పి సాయి హర్ష ,పి తనుశ్రీ , యస్. వందన టి.వర్ణిక, డి.విద్య స్కూల్ సెకండ్ లీడర్స్ గా ఎండి అతియ,కే భార్గవి, టి భార్గవి, బి వరునీ పోటీపడడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిస్టర్ అలీన సిస్టర్ స్టేఫి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కర్ణాకర్, రమేష్, శ్రీకాంత్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# అధైర్య పడొద్దు అండగా ఉంటాను మాజీ మంత్రి హరీష్ రావు

**నంగునూరు ఆగస్టు 2 (సిద్దిపేట పవర్)**

నంగునూర్ మండలం లోని పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, కుటుంబాలకు అండగ ఉంటానని భరోసానిచ్చిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నంగునూర్ మండలం ఆంక్షపూర్ గ్రామ సీనియర్ నాయకులు రుక్మా రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. మగ్దుంపూర్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త బండి సాయిలు తల్లి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సిద్దన్న పేట గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కత్తుల శంకర్ రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.



# నిరుపేద వధువుకు బియ్యం అందజేత

**నంగునూరు ఆగస్టు 02 (సిద్దిపేట పవర్)**

శనివారం రోజు నంగునూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బోనగిరి భాగ్యలక్ష్మి భర్త కీ,శే రవి ముదిరాజు అతని కూతురు బోనగిరి అంజలి వివాహం అని తెలుసుకున్న నంగునూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి చౌడచర్ల మమత జయపాల్ రెడ్డి, మాజీ మంత్రి , స్థానిక శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు కి తెలపగా మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశం మేరకు మాజీ సర్పంచ్ శ్రీమతి చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి నిరుపేద వధువుకు 50కిలోల బియ్యం అందజేశారు విషయం తెలుసుకున్న ఇరుగు పొరుగువారు వధువు కుటుంబ సభ్యులు తదితరులు ఎమ్మెల్యే హరీష్ రావు కి, మాజీ సర్పంచ్ శ్రీమతి చౌడుచర్ల మమత జయపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ సీనియర్ నాయకుడు దేవులపల్లి కనకయ్య, కొండిల రాజు జంగిటి నరసింహులు, జంగిటి ఐలయ్య, జంగిటి ఆంజనేయులు తదితరులు పాల్గొని కృతజ్ఞతలు తెలియజేశారు



# వైద్య ఆరోగ్యశాఖ పదోన్నతులలో అవినీతి అక్రమాలు అవాస్తవం ....

**రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వర్ రెడ్డి**



**సికింద్రాబాద్, ఆగస్టు 02 ( సిద్దిపేట పవర్):**

వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో ఇటీవల జరిగిన పదోన్నతులలో అవినీతి అక్రమాలు జరిగాయని అనడం పూర్తిగా అవాస్తవమని రాష్ట్ర ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం ఐ ఎన్ టి యూ సి 3194 జనరల్ సెక్రెటరీ బొందుగుల వెంకటేశ్వర్ రెడ్డి ఖండించారు. శనివారం ఆయన యూనియన్ రాష్ట్ర నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడుతూ.. చాలాకాలంగా వైద్య ఆరోగ్య శాఖలో పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ , ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ మరియు డైరెక్టర్ ఆఫ్ హెల్త్ లకు విన్నవించగా వారు స్పందించి ఈ సంవత్సరం ఆగస్టు తో ప్యానెల్ ఇయర్ ముగుస్తున్నందున వారు వెంటనే సీనియార్టీ లిస్టులను తయారు చేయించి ప్రస్తుతం ఉన్న ఖాళీలకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా పూర్తి పారదర్శకంగా ఎలాంటి అవినీతి అక్రమాలకు అవకతవకలకు తావు లేకుండా నిబంధన మేరకు ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వడం జరిగింది. ఇది సహించలేని ఒక గుర్తింపు లేని సంఘం నాయకుడు గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వంతో అంటకాగి ప్రస్తుత ప్రభుత్వాన్ని అప్రాతిష్ట పాలు చేసేందుకు నిరాధారమైన ఆరోపణలు చేస్తూ అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. నిరాధారమైన ఆరోపణలు చేసిన గుర్తింపు లేని సంఘం ఉద్యోగులు గతంలో వచ్చిన ప్రమోషన్లను తిరస్కరించి మళ్లీ వారి ఇంటి దగ్గరలోనే పనిచేసే స్థానాలు ఉండాలని వారి స్వార్థం కోసం ఈ కౌన్సిలింగ్ ప్రక్రియను బదనాం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రమోషన్లు పొందిన వారిలో గత నెల జూలై 31న పదవి విరమణ పొందే ఉద్యోగులు ఉన్నందున వారికి ప్రమోషన్లు కల్పించడం జరిగింది అన్నారు. పారదర్శకంగా జరిగిన ఈ పదోన్నతి ప్రక్రియపై అసత్య ఆరోపణలు చేసిన ఉద్యోగుల పైన శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి అవగాహన లేని సంఘం నాయకుల ప్రకటన వలన పదోన్నతులు అవకాశం ఉన్న ఉద్యోగులకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆయన అన్నారు.



# గజ్వేల్ ప్రజలకు శాశ్వతంగా మంచినీటి సమస్యను చేసిన తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం

- రేపటినుండి గజ్వేల్ నియోజకవర్గం ప్రాంత ప్రజలకు ప్రతి ఇంటికి నల్ల ద్వారా పుష్కలంగా గోదావరి శుద్ధ జలాలు
- వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ నియోజకవర్గం ప్రజల శాశ్వత మంచినీటి సమస్యను పర్కరించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు .ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ 1410 కోట్లు ఖర్చుపెట్టి మల్లన్న సాగర్ నుండి మంగోల్ వద్ద ప్రపంచంలోనే అతిపెద్ద ఫిల్టర్ బెడ్ నిర్మాణం చేసి కోమటి బండి వరకు 15 కిలోమీటర్ల పైప్ లైన్ వేసి గజ్వేల్ నియోజకవర్గం దుబ్బాక నియోజకవర్గలకు శాశ్వతంగా మంచినీటి సమస్యను దూరం చేసిన తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈరోజు గజ్వేల్ ప్రజల పక్షాన గజ్వేల్ ఆడబిడ్డల పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ కెసిఆర్ చిత్రపటానికి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి జలాభిషేకం చేశారు.గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు ఈ రోజు ఒక శుభ పరిణామం ఈరోజు ఒక మంచి రోజు అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు శాశ్వత మంచినీటి సమస్యను దూరం చేసిన నాయకుడు కేసీఆర్ అన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం దాదాపు 1210 కోట్ల రూపాయలతో మల్లన్న సాగర్ నుండి కోమటిబండ వరకు మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందిస్తే అక్కడక్కడ మిగిలిపోయిన చిన్న చిన్న పనులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచి కాలయాపన చేసి నెల రోజులుగా ప్రజలకు త్రాగునీటి అందించక చిన్న చిన్న పనులు చేయలేని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండిపడ్డారు.గత 75 ఉమ్మడి కాంగ్రెస్ ఆంధ్ర పాలనలో తెలంగాణ రాష్ట్రం త్రాగునీటి కోసం నలిగిపోయిందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కనీసం మంచినీటి సమస్యను లేక పోయారని గత ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఉమ్మడి పాలనలో గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో త్రాగునీటి కోసం దశాబ్దాల తరబడి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచినీళ్లు అందించని దుస్థితిలో ఉండేవన్నారు గతంలో మంచినీళ్ల కోసం నానా కష్టాలు పడేవారని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలం వస్తే చాలు మహిళలు ఖాళీ బిందెలతో బోర్లు, బావుల వద్దకు, ట్యాంకర్ల మహిళలు లైన్లో కడుతూ మంచినీళ్ల కోసం ఇబ్బందులు పడే వారన్నారు పంచాయతీలు, మహిళలు మంచినీళ్ల కోసం ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయంలో,గ్రామ పంచాయతీల వద్ద, రోడ్లపై కూర్చొని రాస్తారోకలు ధర్నాలు చేసేవారాని గుర్తు చేశారు చాలీచాలని నీటి కోసం ప్రజలు మహిళలు రాత్రింబవళ్లు నిద్రమాని ఖాళీ బిందెలతో నిరీక్షించే వారని తెలిపారు. మహిళలు ఖాళీ బిందెలతో కొట్టుకునేవారని బావుల నుండి,బోర్ల నుండి బిందెలు మోసి మోసి మహిళల భుజాలు కాయలు కాసేటివని తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో శాశ్వతంగా మంచినీటి సమస్యను దూరం చేయాలని కంకణం కట్టుకొని ప్రజలకు హామీ ఇచ్చి కెసిఆర్ సారథ్యంలో భగీరథ పథకాన్ని రూపొందించి ప్రతి ఇంటింకీ గోదావరి శుద్ధ జలం అందించిన నాయకుడు కేసీఆర్ అన్నారు.దశాబ్దాలుగా తాగునీటి కోసం నలిగిన జనం తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్ హయాంలో కెసిఆర్ గారి మానస పుత్రిక మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి నల్లా ద్వారా గోదావరి శుద్ధ జలం సరఫరా అవుతున్నాయని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా సిద్దిపేట జిల్లా, జనగామ జిల్లా, యాదాద్రి భువన గిరి జిల్లా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, హైదరాబాద్, వరంగల్ జిల్లా ప్రాంత ప్రజలకు శాశ్వతంగా త్రాగునీటి సమస్యను దూరం చేసిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. గోదావరి నుండి సముద్రంలో వృధాగా పోతున్న గోదావరి జలాలను కొట్టి కాళేశ్వరం ద్వారా కన్నెపల్లి వద్ద వెంటనే పంపులు ఓపెన్ చేసి గోదావరి జలాలను ఎల్లంపల్లి జలాశయానికి నీళ్లు తీసుకువచ్చి కేనాల్స్ ద్వారా కాలువల ద్వారా రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లను నింపి ఎండిపోతున్న రైతుల పంట పొలాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వర్షాలు లేక రైతులు పంటలు ఎక్కడ ఎండిపోతాయని మొగులుకు ముఖం పెట్టి వర్షాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గోదావూరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్న గోదావరి నది పరవాలు తొక్కుతున్న రైతులపై కక్ష కట్టి మల్లన్న సాగర్ నుండి కొండపోచమ్మ సాగర్ నుండి హల్దీవాగులోకి కూడవెల్లి వాగులోకి సాగునీరు వదలక పోవడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వం రైతాంగానికి సకాలంలోనే సాగునీరు అందించి రైతులను ఆదుకొని రైతులను రాజును చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతులకు వ్యతిరేకంగా ప్రజలకు వ్యతిరేకంగా పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు ప్రజలు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డిని తిట్టిపోస్తున్న జ్ఞానోదయం అవడం లేదని ఎద్దేవ చేశారు.మాజీ మునిసిపల్ చైర్మన్ యన్ సి రాజమౌళి మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మండలబీ ఆర్ యస్ బెండే మధు పట్టణ అధ్యక్షులు నావాజ్ మీరా మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి నూనె కుమార్ యాదవ్ మాజీ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు దేవి రవీందర్ మాజీ జడ్పీటీసీలు మంగమ్మ రాంచంద్రం పండుగ మల్లేశం మాజీ రాష్ట్ర ఎంపీటీసీ ల ఫోరమ్ దేవి రవీందర్ మునిసిపల్ కౌన్సిలర్స్ కనకయ్య చందు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకులు కో ఆప్షన్ మెంబెర్స్ ఇక్బాల్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తాం...

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సికింద్రాబాద్,ఆగస్ట్ 02 (సిద్దిపేట పవర్):** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం సికింద్రాబాద్ సీతాఫల్ మండి జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్ లో సికింద్రాబాద్ నియోజకవర్గ లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను శాసనసభ్యులు పద్మారావు గౌడ్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఉన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో 1803 కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని అలాగే కొత్తగా 11955 మంది లబ్ధిదారుల్లో పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇంకా3 వేల రేషన్ కార్డులు వెరిఫికేషన్ నడుస్తుందని, సికింద్రాబాద్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డులు 47345 నుండి 49148 కి పెరిగాయని అన్నారు.అలాగే లబ్ధిదారుల సంఖ్య 156268 నుండి 168223 కి పెరిగాయని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నో ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, మహిళలు సామాజికంగా ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డు బియ్యం తీసుకోవడమే కాదు ఇది ఒక గుర్తింపు అని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గత వారమే 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తయ్యాయి.. 6800 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా విడుదల చేశామని..రైతులకు రుణమాఫీ పూర్తి చేశామని ఈ సందర్భంగా వివరించారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచామని, 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇస్తున్నామని నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని అన్నారు. హైదరాబాద్ లో ఎలా కేటాయించాలని మార్గదర్శకాలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. ఉపాధి దగ్గరే ఇల్లు ఇవ్వాలని పాలసీ తీసుకుంటున్నామని తెలిపారు. నగరంలో శానిటేషన్ ,స్ట్రీట్ లైట్స్, రోడ్స్ ,ఫ్లై ఓవర్ లు ,డ్రైనేజీలు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. రేషన్ కార్డులు పొందిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ జి ముకుంద రెడ్డి, ఆర్డిఓ సాయిరాం, డీఎస్ఓ శ్రీనివాస్,కాంగ్రెస్ ఇంచార్జీ ఆదం సంతోష్ కుమార్, కార్పొరేటర్లు సామల హేమ,శైలజ,సునీత,ప్రసన్న లక్ష్మి,అనిల్ కుమార్, కరాటే రాజు,రాజేందర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు





# పద్మశాలి యువజన కార్యవర్గ ప్రమాణ స్వీకరానికి సీఐలకు ఆహ్వానం.

**సిద్దిపేట పవర్:**

దేశంలో ప్రత్యేకమైన, గొప్ప వృత్తి నైపుణ్యాన్ని కలిగిన ఘనత కేవలం పద్మశాలీ అని 4వ తారీకున జరగబోయే పద్మశాలి యువజన సంఘం ప్రమాణ స్వీకారానికి రావాలని మన కుల బాంధవులైన టూ టౌన్ సీఐ ఉపేందర్ , III టౌన్ సీఐ విద్య సాగర్, గారిని కలిసి 4వ తారీఖు జరగబోయే పద్మశాలి యువజన సంఘం ప్రమాణ స్వీకారానికి రావాలని ఆహ్వాన పత్రికను యువజన సంఘ సభ్యులు అందజేశారు.




# సృష్టి కేసులో పోలీస్ కస్టడికి మరో ఇద్దరు నిందితులు

- ఏ–3 కళ్యాణి,ఏ–6–సంతోషి లకు గాంధీలో వైద్య పరీక్షలు
- డా.నమ్రతతో పాటు వీరిని విచారించిన పోలీసులు

**సికింద్రాబాద్, ఆగస్ట్ 02 ( సిద్దిపేట పవర్) :**

సికింద్రాబాద్ కోర్టు అనుమతితో సృష్టి కేసులోని మరో ఇద్దరు నిందితులను గోపాలపురం పోలీసులు శనివారం కస్టడీలోకి తీసుకున్నారు. అక్రమ సరోగసి, శిశువుల కొనుగోలు, విక్రయం తదితర అభియోగాలకు సంబందించిన కేసులో ఏ-3 నిందితురాలిగా ఉన్న విశాఖపట్నంలోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ బ్రాంచీ మేనేజర్ సి.కళ్యాణి అచ్చాయమ్మ, ఏ-6 నిందితురాలిగా ఉన్న అసోం నివాసి ధనశ్రీ సంతోషి లను కస్టడీలోకి తీసుకున్నారు. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు పూర్తయిన అనంతరం వారి ఇద్దరిని నార్త్ జోన్ డీసీపీ కార్యాలయానికి తరలించి విచారించారు. రాజస్థాన్ దంపతులకు సరోగసి పేరుతో ఇచ్చిన బాబు విషయానికి సంబందించిన అంశంపై పోలీసులు కస్టడిలో పలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టినట్లు సమాచారం. ఐదు రోజుల కస్టడిలో భాగంగా సృష్టి సెంటర్ ఓనర్ డాక్టర్ నమ్రత ను రెండో రోజు గోపాల పురం పోలీసులు పలు అంశాలపై విచారించారు. రాష్ట వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసులో అనేక కోణాల్లో విచారిస్తే, మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు.





# జగదేవపూర్ మండలం గ్రామాలకు నీటిని ఇవ్వాలి

**సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**కొడకండ్ల కాల్వ నుండి జగదేవపూర్ మండలంలోని గ్రామాలకు నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంద బోయిన ఎల్లయ్య గత నెల రోజులుగా అనేక గ్రామాలలో వరి నాట్లు వేయడం జరిగిందని నీరు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు నుండి నిర్మించిన చిన్న కాల్వలను జగదేవ్పూర్ మండల పరిధిలో పూర్తిగా నిర్మాణం చేయాలని మునిగడప తిమ్మాపూర్ ఇతర గ్రామాల పరిధిలోను చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కనుకయ్య ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




# పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 20 వ విడత నిధులు విడుదల

**మండల వ్యవసాయ అధికారి యూ. వసంత రావు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** జగదేవపూర్ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 20 వ నిధులను ప్రధానమంత్రి వారణాసి (సభా కేంద్రం) నుండి ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వసంత రావు మాట్లాడుతూ విడత లో రూ 20,500 కోట్ల మొత్తాన్ని వ్యాప్తంగా సుమారు 9.7 కోట్ల అర్హులైన రైతుల ఖాతాలలో నేరుగా డి బి టీ ద్వారా జమ చేయాలని ప్రకటించారు. ఈ పథకంలో ప్రతి రైతుకు రూ.2000 చొప్పున సంవత్సరానికి 3 సార్లు మొత్తంగా రూ 6000 అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జగదేవపూర్ లోని అన్ని రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసారం చేసి రైతులు వీక్షించారు. జగదేవపూర్ మండలంలో ఈ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 20 వ విడతకు సుమారు 8000 మంది రైతులు అర్హులై ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

